ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 442-L (RS)**

**Code No. : 442-L (RS)**

# ಡಿ.ಎಲ್.ಎಡ್. ದ್ವಿತೀಯ ವರ್ಷ
# D.El.Ed. SECOND YEAR

## ಶಿಕ್ಷಣ
## EDUCATION

# ರೂಢಿಯಾಗಿ ಶಿಕ್ಷಣ
# EDUCATION AS PRACTICE

(తెలుగు భాషాంతర)
( Telugu Version )

**(ಪರಿಷ್ಕೃತ ಪಠ್ಯವಸ್ತು)**
**(Revised Syllabus)**

ದಿನಾಂಕ : 13. 10. 2020 ]
Date : 13. 10. 2020 ]

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము – I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. ప్రాథమిక అవసరాలను తృప్తిపరచుకొనుటకు మనుషులు ఎంపికలు చేస్తారు అని నమ్మిన మనోవైజ్ఞానికుడు

   (A) బి.ఎఫ్. స్కిన్నర్ (B) విలియం గ్లేసర్

   (C) జీన్ పియాజె (D) బ్రూనర్

2. శిశుకేంద్రిత విద్యా విధానంలో బహుముఖ్యమైనది

   I. అనుభవాత్మక అభ్యసన

   II. జ్ఞాన నిర్మాణం

   III. పాఠ్యపుస్తక అభ్యసన

   IV. అనువైన విద్యాప్రణాళిక

   *వీటిలో :*

   (A) I మరియు III (B) II మరియు III

   (C) I, II మరియు IV (D) III మరియు IV

3. వెగాట్స్కీగారి సిద్ధాంతం ప్రకారం జ్ఞానాత్మక వికాసానికి సహాయపడని అంశం

(A) జైవిక ఆధారిత పరికల్పన (B) సామాజిక అంతర్ క్రియ

(C) సంస్కృతి (D) భాష

4. ఏడాది పొడవు విద్యాకార్య కృత్యాలను ప్రతిబింబించెడి రికార్డు ఏదనగా

(A) పాఠశాల కాలపట్టిక (B) పాఠశాల పంచాంగం

(C) తరగతి కాలపట్టిక (D) పాఠశాల కార్యాలయ రికార్డులు

5. మూల్యాంకన సాధనమైన రేఖాకృతి ఆధారానికి ఒక ఉదాహరణము

(A) దత్తాంశాలు (B) నమూనాలు

(C) దినచరులు (D) వీడియో క్లిప్పింగ్స్

6. విద్యాప్రణాళిక విద్యార్థులలో పెంపొందించాల్సిన సామర్థ్యాలేమనగా

I. ప్రశ్నించుట

II. కంఠస్థంచేయుట

III. అభిప్రాయాలను వ్యక్తపరచుట

IV. పాఠశాల పరిజ్ఞానం తమ అనుభవాలను సమీకరణం చేసుకొనుట

*వీటిలో :*

(A) I మరియు II (B) II, III మరియు IV

(C) I, III మరియు IV (D) II మరియు IV

7. విద్య ఉమ్మడి జాబితాలో ఉంది అనగా దీని బాధ్యత

(A) కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలది

(B) కేంద్ర ప్రభుత్వానిది

(C) రాష్ట్ర ప్రభుత్వానిది

(D) స్థానిక మరియు రాష్ట్ర ప్రభుత్వానిది

8. తన లక్షణాలు, మనోభావాలు, ప్రవర్తనలు కలిపి తన అస్తిత్వాన్ని తెలుసుకోగల సామర్థ్యం

(A) సానుభూతి (B) సృజనశీల ఆలోచన

(C) విమర్శనాత్మక ఆలోచన (D) స్వ-అవలోకనము

9. అభ్యసనా సంపన్మూలాలను ఎంపికచేసుకునేటపుడు సామాజిక విచారాలను గల్గిన అంశము
   (A) ద్వంద్వార్థము (B) జెవిక వస్తువులు
   (C) సాంస్కృతిక బహుత్వము (D) సందర్భము / సందర్భోచితము

10. సహానుభూతి అనగా
    (A) తనదెన భావాలను గుర్తించెడి సామర్థ్యం
    (B) ఇతరులతో మనోభావాలను కల్గిన సామర్థ్యం
    (C) తన భావాల మూలాలను తెలుసుకొను సామర్థ్యం
    (D) తమ మనోభావాల మూలాలను తెలుసుకొనెడి సామర్థ్యం

## భాగము – II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. అంతర్ వ్యక్తిత్వ సంబంధ నెపుణ్యాన్ని పిల్లల్లో ఎందుకు పెంపొందించాలి ?

12. పొజిషన్ పేపర్ తరగతి లావాదేవీలను మార్గదర్శన చేయుటకు సరెన నాలుగు తత్వాలను పట్టీచేయండి.

13. సహకార అభ్యసనకు సరెన *రెండు* ఉదాహరణలను తెల్పండి.

14. స్వీయావలోకన బోధనయొక్క సరెన *రెండు* తత్వాలను తెల్పండి.

15. సాంప్రదాయక తరగతి మరియు కలుపుగోలు అభ్యసనా స్నేహశీల తరగతుల నడుమగల *రెండు* వ్యత్యాసాలను రాయండి.

16. ఒక పాఠశాల ప్రజాస్వామ్య పాఠశాల అని ఏ అంశాల ఆధారంగా నిర్ధారింపబడుతుంది ?

17. ఉపాధ్యాయులుగా పాఠశాలను ఒక విశాలమెన వ్యవస్థయొక్క భాగంగా ఎలా ఏర్పాటుచేయగలరు ?

18. విమర్శనాత్మక ఆలోచనాపరుల *నాలుగు* లక్షణాలను పట్టీచేయండి.

## భాగము – III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమెనది వాటిలో **(a)** లేదా **(b)** లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) "సామాజిక అంతర్క్రియ మరియు భాష జ్ఞానాత్మక వికాసాన్ని నిర్మిస్తుంది / రూపుదిద్దుతుంది." ఈ నిర్వచనాన్ని వివరించండి.

    *లేదా*

    b) ఒక ఉపాధ్యాయుడిని "బహుకార్య చతురుడు" అని పిలువబడాలంటె అతనిలో ఉండాల్సిన ప్రముఖ గుణగణాలను స్పష్టంచేయండి.

20. a) పాఠశాల ఒక సంస్థగా కార్యనిర్వహణ చేయడానికి ఉండాల్సిన విభాగాంశాలను రాసి, వాటిలో ఒకదానిని వివరించండి.

    *లేదా*

    b) ఒక పాఠశాల నిర్వహణా వ్యవస్థయొక్క ప్రముఖ ప్రక్రియలను రాసి, ఏదేని ఒకదానిని వివరించండి.

21. a) వస్తురూప అభ్యసనా సంపన్మూలాల వర్గీకరణను సరైన ఉదాహరణాలతో స్పష్టంచేయండి.

లేదా

b) కళలు మరియు సౌందర్యోపాసన అభిరుచిని పెంపొందించుటలో సహకారియైన అంశాలను తెల్పండి.

22. a) VI వ తరగతి విద్యార్థులకు కృత్యాధార బోధనను ఎలా ఉపయోగించుకోవాలో ఒక భావన / తలంపు ద్వారా వివరించండి.

లేదా

b) విమర్శనాత్మక విద్యా విధానంలో ఇమిడియున్న ఐదు అంశాలను ఉపయోగించుకుని విమర్శనాత్మక ఆలోచనను ఎలా పెంపొందించగలరు ?

23. a) మీ ఇంటర్న్‌షిప్ తర్ఫీదు సమయంలో మీరు తయారుచేసిన ఏదేని ఒక పాఠ్యప్రణాళిక ( Lesson plan ) నుండి ఒక బోధనా సంగతిని ఎన్నుకుని దానిని తయారుచేయండి.

లేదా

b) VII వ తరగతిలో మీకిష్టమైన పాఠం ఒకదానికి 5E విధానంలో ఉన్ముఖీకరణం / నిమగ్నం మరియు అన్వేషణ దశలకు రూపించండి.

24. a) అభ్యసనా సంపన్మూలమును విమర్శనాత్మక మూల్యాంకనం చేయునపుడు గుర్తుంచుకోవాల్సిన ఐదు అంశాలను పట్టిచేయండి.

లేదా

b) లభ్యమైన సంపన్మూలాల అత్యుత్తమ ఉపయోగాన్ని ఖచితపరచుకోడానికి మీరు ఉపయోగించెడి ఐదు కొలమానాలను సూచించండి.

25. a) "సృజనాత్మక ఆలోచన ఎల్లప్పుడూ బహుముఖ ఆలోచనగా ఉంటుంది." ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

లేదా

b) "జీవితము సమస్యలు మరియు సవాళ్ళను గల్గివుంది" ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

26. a) "నిర్మాణాలు మరియు ప్రక్రియలను ఏర్పరచుటద్వారా పాఠశాల తన లక్ష్యాలను సాధిస్తుంది." ఈ నిర్వచనాన్ని స్పష్టంచేయండి.

లేదా

b) "పాఠశాలతన దూరదృష్టిని సాధించుటకు సంపన్మూలాలు అవసరం." ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.